క్లుప్తంగా

స్టేషన్‌ఘన్‌పూర్ నుంచే పోటీ చేస్తా..

స్టేషన్‌ఘన్‌పూర్: కొంతమంది పనిగట్టుకుని తాను ఘన్‌పూర్ నియోజకవర్గంలో పోటీ చేయడం లే దని, వేరే నియోజకవర్గానికి వెళ్త న్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు.. వాటిని నమ్మొద్దు.. ఇక్కడి నుంచే పోటీ చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరిలా సొంత నియోజకవర్గం కాదని పక్క నియోజకవర్గాల్లో పోటీ చేసే నీచ సంస్కృతి తనకు లేదన్నారు. శ్రీహరి ఓటమి భయంతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, 30 ఏళ్ల రాజకీయ జీవితం అని చెప్పుకునే ఆయన.. మూడుసార్లు మంత్రిగా పనిచేసి నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. కనీసం ఒక్క ప్ర భుత్వ డిగ్రీ కళాశాల తీసుకు రాలేదని ధ్వజమెత్తా రు. సీఎం కేసీఆర్‌తో పాటు బీఆర్‌ఎస్ పార్టీ నేతలు గతంలో చేసిన హామీలను నెరవేర్చిన తర్వాతే అసెంబ్లీ ఎన్నిక ల్లోకి రావాలని డిమాండ్ చేశారు.

ఆకాశంలో అద్భుతం



స్టేషన్‌ఘన్‌పూర్ : ఆకాశంలో అద్భుతం చోటుచే సుకుంది. సాధారణంగా ఇంద్రధనస్సు అర్ధ వృత్తాకారంలో కనిపిస్తుంది. అయితే శుక్ర వారం మధ్యాహ్నం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆకాశం మేఘావృతమైన సమయాన సూర్యుడి చుట్టూ రా వృత్తాకారంలో ఇంద్రధనస్సు మెరిసింది. ఆ దృశ్యాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

‘ప్రభుత్వ పతనం తప్పదు’

పాలకుర్తి: గిరిజనులను, లంబాడీలను మోసం చేసిన చరిత్ర బీఆర్‌ఎస్ పార్టీదని కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉప ఎన్నికల్లో గిరిజనబంధు ఇస్తా అని ఉప ఎన్నిక ల్లో ఓట్లు దండుకున్న తరువాత మోసం చేసిన చరిత సీఎం కేసీఆర్ ది అన్నారు. సమావేశంలో కిష్టాపురం ఉప సర్పంచ్ మహేందర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు బానోత్ రమేష్‌నా యక్, మౌర్య సుధాకర్,రవినాయక్, హా తిరామ్, తిరుపతి, నితిన్ పాల్గొన్నారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: ఏళ్ల తరబడి పాఠశాలల్లో అనేక సేవలు అందిస్తున్న స్వీపర్ల గోడు ప్రభు త్వం పట్టించుకోవడం లేదని తక్షణం వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంత రం ఏఓ రవీందర్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నా మని వారు అవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీను, సంఘం జిల్లా అధ్య క్షుడు అంజయ్య, స్వీపర్లు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

దేవరుప్పుల : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్టీ వర్గీకరణ చేస్తామని చెప్పిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దారా వత్ రామ్‌సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జనాగమ–సూర్యాపేట రహదారిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ గిరిజన ప్రజాప్రతినిధులు రాజన్న, బాలునాయక్, దేవా, యాకుబ్, అమర్‌సింగ్, లాలునాయక్, పాల్గొన్నారు.

వర్గీకరణతోనే భవిష్యత్



జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ లకు భవిష్యత్ ఉంటుందని ఎమ్మార్పీఎస్(నెష నల్ మాదిగ రాజకీయ పోరాట సమతి) వ్యవ స్థాపక అధ్యక్షుడు బీఎస్.రమేష్‌కుమార్ అన్నా రు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా నాయకులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పాలకులు చేస్తున్న మోసాలను ఎండగట్టాల న్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డోలా శోభన్ బాబు, ఇన్‌చార్జ్‌లుగా తాటికాయ చిరంజీవి, సోమారపు అయిలయ్య, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గాదెపాక నాగరాజు, పాలకుర్తికి ఇలవెల్లి యాకయ్య, జనగామకు కంతి రాము నియమితులయ్యారు.రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి దండెపల్లి సైదులు, విల్సన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి కుమార్ పాల్గొన్నారు.



చిల్పూరు: వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు



కొడకండ్లలో..



లింగాలఘణపురం : నెల్లుట్ల శివాలయంలో..



రఘునాథపల్లి: పూజలు చేస్తున్న సర్పంచ్

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ మాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సంద ర్భంగా జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, పాలకు ర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, లింగాలఘణపురం, దేవరుప్పుల, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథపల్లి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయమే తలంటు స్నానాలు ఆచరించి ఆచార సంప్ర దాయాలకనుగుణంగా లక్ష్మీదేవిని అలంకరించి పూజలు నిర్వ హించారు. లక్ష్మి వ్రతాలను నోముకున్న ప్రతి వారి ఇంటి భోగభాగ్యాలు, సిరి సంపదలతో తులతూగుతారని పలువురు తెలిపారు. కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, ఈఓలు, ఆలయ కమిటీ చైర్మన్లు, పూజారులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ: కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



జనగామ : శ్రీ సరస్వతీ శిశుమందిర్ స్కూల్‌లో..



బచ్చన్నపేట : వ్రతాలు చేస్తున్న మహిళలు



నర్మెటలో...



పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వరాలయంలో..



పాలకుర్తి టౌన్‌లో..

జనగామ టికెట్ పోచంపల్లికే ఇవ్వాలి



బచ్చన్నపేట : జనగామ ఎమ్మెల్యే టికెట్‌ను ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికే ఇవ్వాలని పలువురు నాయకులు కోరారు. శుక్రవారం మండ లంలోని పలువురు శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని అన్నోజిగూడలో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడంతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోచంపల్లి యువ నాయక త్వంతో అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తున్నార న్నారు. కలిసిన వారిలో కేబీఆర్ ఫౌండేషన్ అధ్య క్షుడు కొండి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లవరం అర వింద్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, నాయకు లు గుర్రపు బాల్‌రాజు, బొమ్మెన ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, మోహిన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ రూరల్: ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకులు అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నా రు. శుక్రవారం జనగామ ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వ ర్యంలో మండలంలోని శామీర్‌పేటలో సాయంత్రం ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనేక పథకాల ద్వారా అన్ని రంగాల్లో ఎదగడానికి పురు షులు, మహిళలకు రుణాలు ఉపయోగపడుతాయ న్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సర్పం చ్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వంతెన పనులు వెంటనే చేపట్టాలి

- కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన

రఘునాథపల్లి: మండల పరిధి ఖాంజీపేట వాగుపై మంజూరైన వంతెన పనులు వెంటనే చేపట్టాలి.. లేదంటే ఆ టెండర్ రద్దు చేసి మరో కాంట్రాక్టర్‌కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు సోమనాథ్ మాట్లాడుతూ ఖాంజీపేట వద్ద రహదారిపై వాగు ప్రవాహానికి వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని, ఆర్టీసీ బస్సు సైతం గ్రామంలోకి రావడం లేద న్నారు. బ్రిడ్జి పనులు చేపట్టాలని అధికారులు, పాల కుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పనులు జాప్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరే ట్‌లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల నరేంద ర్, గాదె మహేందర్‌రెడ్డి, ఎండీ.హయత్‌అలీ, ఎం డీ.షబ్బీర్‌మియా, గూడెల్లి సురేష్, తూడి సుదర్శన్, లింగాల జోగారెడ్డి, గొట్టం కర్ణాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



లింగాలఘణపురం: మండల పరిషత్ కార్యాలయం లో గృహలక్ష్మి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను శుక్ర వారం జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ పరిశీలించారు. త్వరగా ఆన్‌లైన్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో మొక్క లు నాటేందుకు అనుకూలంగా ఉన్న స్థలాన్ని సంద ర్శించారు. సీఈఓతో ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ మల్లికార్జున్ ఉన్నారు.

సర్పంచ్‌ను అభినందించిన అదనపు కలెక్టర్



తరిగొప్పుల: సొంత నిధులు, సొంత భూమి వెచ్చించి గ్రామాభివృద్ధికి కృషిచేసిన మరియా పురం సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డిని అదనపు కలెక్టర్ సుహాసిని అభినందించారు. శుక్రవారం మండల పరిధి అబ్దుల్‌నాగారం, మరియాపురం గ్రామాల్లో పర్యటించిన ఆమె పల్లెప్రగతి అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీ, పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్ తనిఖీ చేశారు. ఆమె వెంట డీపీఓ రంగాచారి, ఫారెస్ట్ బీట్ అధికారి శోభారాణి, ఎంపీఓ అలాం, దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు భూక్య లింగం, అమన గంటి మహేందర్ ఉన్నారు.

మహిళల అభ్యున్నతికి దయన్న కృషి



దేవరుప్పుల : ఇంటింటా బొట్టు పెడుతున్న ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల : పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృ ద్ధిలో భాగంగా మహిళల అభ్యున్నతి కోసం మంత్రి దయన్న కృషి మాటల్లో చెప్పలేనిదని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కడవెండిలో వల్మిడీ శ్రీ సీతారాములు ఆలయ పునఃప్రతిష్ఠాపన కోసం ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా బొట్టు పెట్టి ఆహ్వానం పలికారు. అనంతరం దొడ్డి కొము రయ్య స్మారక భవనంలో సెర్ప్, ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితకుట్టు శిక్షణ మహిళలకు సర్టిఫికెట్లు, చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమా ల్లో ఎంపీపీ బస్వ సావిత్రి, జెడ్పీటీసీ పల్ల భార్గవి, సర్పంచ్ బెట్లీనా, ట్రస్టు కోఆర్డినేటర్ కల్పన, ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి, చందన మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠ మహోత్సవానికి రావాలి

కొడకండ్ల : పాలకుర్తి మండలం వల్మిడిలో సెప్టెం బర్ 4న నిర్వహించే సీతారాముల ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రతి ఇంటి నుంచి తరలిరావాలని మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీలు కోరారు. శుక్రవారం మండలంలోని పెద్దబాయితండ, బోడోనికుంట తండ, రామన్నగూడెం గ్రామాల్లో ప్రచార రథంతో ప్రచారం నిర్వహించి ఆహ్వానపత్రికలు అందిం చారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, అభిమన్ గాంధీనాయక్, సునీత, రాంకోటి, పుల్సింగ్ నాయక్, సత్యనారాయణ, మేకల రమేష్ తదితరు లు పాల్గొన్నారు.

యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి

రఘునాథపల్లి: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకు లు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పురం యుగేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ ఈ నెల 26, 27న ప్రతి పోలింగ్ బూత్‌లలో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారన్నారు. అవ కాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దేవరుప్పుల...

ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్య క్రమం చేపట్టినట్లు తహసీల్దార్ హుస్సేన్ తెలిపారు. అర్హులైన యువతీ యువకులు బూత్ లెవల్ అ. దికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఆర్‌ఐ రాజు, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

తరిగొప్పుల: అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిం డిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసు కోవాలని తహసీల్దార్ నాగదివ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీల్లో మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేం ద్రాల్లో ప్రత్యేక క్యాంపెయినింగ్‌లో భాగంగా బూత్ స్థాయి అధికారి అందుబాటులో ఉంటారని సూచిం చారు. ఓటరు నమోదు, సవరణ, తొలగింపునకు ఫాంల ను బీఎల్‌ఓలకు అందజేయాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



లింగాలఘణపురం : పరశురామ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్‌కు చెందిన సంగ లక్ష్మినారాయ ణ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య బాధిత కు టుంబాన్ని గురువారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రడపాక సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు ఉన్నారు.

లింగాలఘణపురం : మండలంలోని కుందారంలో అనారోగ్యంతో చనిపోయిన కొమ్మరాజు పరశు రామ్ మృతదేహానికి ఎమ్మెల్యే రాజయ్య శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అం దించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు శ్రీనివాసు, నాయకులు ఆగరాజు, యాకయ్య, ఖలీల్, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన రాజారపు రామ స్వామి, గాదె అరవింద్, జోగు స్వప్నల కుటుంబా నికి నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు, 6వ వార్డు సభ్యుడు కొలిపాక వేణు తనవంతుగా చేయూతను అందించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బియ్యాన్ని శుక్ర వారం మృతుడి కుటుంబ సభ్యులను అందించారు. ఆయన వెంట జీడి మహేష్, కొలిపాక శంకర్, రడ పాక ఆరోగ్యం, గట్టు రఘు, సింగపురం అభిలాష్, చింత అమృతరాజ్, అఖిల్, విక్రమ్ ఉన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామ మాజీ సర్పంచ్ చెవుల నర్సయ్య(65)అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం మృతి చెందాడు. బాధిత కు టుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వా రిలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్తారి, నాయకులు బాలకిషన్‌గౌడ్, రాము, సిద్ధిరాములు, శ్రీనివాస్, మహాత్మాచారి, యాదగిరి, మల్లేష్, పోచయ్య, యాదగిరి, నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

చిల్పూరు/తరిగొప్పుల/పాలకుర్తి/రఘునాథపల్లి: మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలం టూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌లకు, డిప్యూటీ తహసీల్దార్లకు, ఆర్‌ఐలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2017 నుంచి ప్రభుత్వం మీసేవా ట్రాన్సిలేషన్ కమీషన్ పెంచడం లేద న్నారు. 2018లో ఈఎస్డీ కమీషనర్, ఐటీ సెక్రటరీ అయేస్ రంజన్ కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. అది నేటికి అమలు కాలేద న్నారు. తొలగించిన రేషన్‌కార్డు, పహాణి ఫారం, 1బీ లాంటి ఇతర సర్వీసులను మీసేవ వారికే పున రుద్ధరించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా వినతిపత్రాలు అందజేశామని పేర్కొన్నారు. సమావేశంలో ప్రశాంత్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



తరిగొప్పుల : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మీసేవ నిర్వాహకులు

సంక్షిప్త వార్తలు

యువత చేతిలోనే దేశ భవిష్యత్

స్టేషన్‌ఘన్‌పూర్: యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, రక్షణారంగంలో చేరి దేశ సేవ చేయడం లో యువత ముందుండాలని స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ ఏఎన్‌ఓ, పీడీ బాల శౌరయ్య అన్నారు. స్థానిక మిలిటరీ డిఫెన్స్ అకాడ మీలో శిక్షణ పొంది కేంద్ర సాయుధ బలగాల్లో(బీ ఎస్‌ఎఫ్) ఉద్యోగం సాధించిన బానోతు విజయ్, బక్కోళ్ళ ప్రశాంత్, ఎల్లావుల సందీప్‌లను శుక్ర వారం డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో మిలిటరీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్, ఆర్మీ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపుకోసం సైనికుల్లా పని చేయాలి

జఫర్‌గఢ్: పార్టీ గెలుపు కోసం బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కర్ణాటక కండ్గొలు ఎమ్మెల్యే ఏఆర్ పాటిల్ కోరారు. మండల కేంద్రం లో బీజేపీ మండల సమావేశాన్ని శుక్రవారం నిర్వ హించారు. మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వం లో దేశం అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. ప్రపంచ స్థాయిలోనే దేశానికి మోదీ ప్రత్యేక గుర్తిం పు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో నియో జకవర్గ కన్వీనర్ అంజిరెడ్డి, రాష్ట్ర సంస్కృతి శాఖ కన్వీనర్ ఎండి వలిపాష, జిల్లా నాయకులు బుర్ర తిరుపతిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొరు కొప్పుల నాగేష్‌గౌడ్, పాల్గొన్నారు.

రూ.25వేల విరాళం

లింగాలఘణపురం : మండలంలోని నాగారంలో నిర్మిస్తున్న పోచమ్మగుడి నిర్మాణానికి జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.25 వేల విరాళం అందజే శారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఉన్న జెడ్పీటీసీ వద్దకు సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో మర్యాదపూ ర్వకంగా కలువగా విరాళం అందజేశారు.

ఎంపీడీఓ కార్యాలయం సందర్శన

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ శుక్రవారం ఆకస్మికం గా సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనం తరం మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది బాధ్య తగా పనిచేయాలని ఆదేశించారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

నర్మెట : మండలంలోని కన్నెబోయినగూడెంకు చెందిన ఉప్పరి సాయికృష్ణ, అమ్మాపురం గ్రా మా నికి చెందిన గుంటిపల్లి వెంకటేశ్ వేర్వేరు సందర్భా ల్లో తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించారు. స్పందించిన పో లీసులు సీఈఐఆర్ టెక్నాలజీ అప్లికేషన్ ద్వారా వివరాలు తెలుసుకుని సెల్‌ఫోన్‌లు తెప్పించిన ఎస్సై గైకాడి అనిల్ కుమార్ శుక్రవారం తిరిగి వారికి అప్పగించారు. ఎస్సై, పీసీలు రమేష్, కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్: 2023–24 విద్యాసంవత్స రానికి గాను ఐటీఐలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల ల్లో చేరేందుకు మూడో విడత ప్రవేశాలకు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలేరు కళాశాల ప్రిన్సి పాల్ బి.హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఈనెల 30 లోపు నమోదు చేసుకోవాలని వివరాలకు 9866843920 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వర్గీకరణను మరిచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

బచ్చన్నపేట : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీక రణను మరిచాయని ఎమ్మార్పీఎస్ మండల ఇన్ చార్జ్ అంబేద్కర్ అన్నారు. శుక్రవారం ఆయన మా ట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీలను కేవలం ఓటర్లుగా గుర్తించి తదనంతరం వారి సమ స్యలను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ నెల 27న స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో జరిగే సమావేశానికి మం డలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కో రారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ అల్వాల న ర్సింగారావు, నాయకులు రాజు, అనిల్, అంజయ్య, ఇస్తారి, కుమార్, లక్ష్మణ్, పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్‌కు డాక్టర్ రాజమౌళి దరఖాస్తు

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వాలని ప్రముఖ డాక్టర్ చంద్రగిరి రాజమౌళి శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తనను పోటీ చేయా లని కొన్నాళ్లుగా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారన్నారు. ఈ మేరకు అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు, ఏఐసీసీ తనకు అవకాశం ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఈసారి పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా కలిసి కట్టుగా పని చేసి స్టేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవే స్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగ రావు, రావుల రాంరెడ్డి, మోర్తాల ప్రభాకర్, బక్క శ్రీనివాస్, కుర్రెముల రమేష్, దేవర సత్యనారాయ ణ, మల్లేష్, రమేష్, శ్రీనివాస్, స్వామి, నాగరాజు, సిద్దులు, సోమయ్య, సూర్యం పాల్గొన్నారు.



సంస్కృతీ సంప్రదాయాలను మరువరాదు



స్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే

జనగామ: మన సంస్కృతీ, సంప్రదా యాలను ఎప్పటికి మరువరాదని కర్ణాటకలోని తిరాల్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే సిద్ధప్ప కల్లప్ప స వాడి అన్నారు. పట్టణంలోని బీరప్ప గడ్డ ఏరియాలోని శ్రీ సరస్వతి శిశుమం దిర్ (విద్యాభారతి కాన్సెప్ట్ స్కూల్) స్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన శుక్రవారం విద్యార్థులతో మాట్లాడుతూ ఎలా చదువు తున్నారంటూ ప లకరించారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు మీపై పెట్టు కున్న నమ్మకాన్ని నిజం చేయాలని సూచించారు. ఆయన వెంట జైన రమేష్, బుస్సా సిద్దేశ్వర్, పక్కీర్ యాదగిరి, దొంతుల శేఖర్, పోకల రాజయ్య, హెచ్ ఎం బాల్‌నర్సయ్య, సొడ రమేష్, ఆచార్యులు, మహిళలు పాల్గొన్నారు.